THE VIZIANAGARAM DISTRICT GAZETTE

విజయనగరం జిల్లా రాజపత్రం

LOCAL MUNICIPAL SHEET EXTRA ORDINARY SUPPLIMENT

లోకల్ అండ్ మునిసిపల్ షీట్ అసాధారణ అనుబంధం

PUBLISHED BY AUTHORITY

అధికారం క్రింద ప్రచురణ చేయబడినది.

గజిట్ నంబరు: 138/2021/A8 తేది:20.07.2021

# సాలూరు పురపాలక సంఘ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం: 3255/2020/ఎ1 తేది: .07.2021

**అస్తిపన్నుల మదింపు - జి.ఓ.ఎం.ఎస్.నెం.198 లోని "ఆస్తి పన్ను విధింపు నియమాలు - 2020" ల ననుసరించి ఆస్థుల క్రయ విక్రయాలకు రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల "మూలధన విలువల" ఆధారంగా అస్తిపన్ను విధించుటకు నిర్ణయించిన రేట్ల తుది నోటిఫికేషన్**

<<>><><<>>

ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టం-1965 మరియు తేది. 24.11.2020 న జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.198 లోని "ఆస్తి పన్ను విధింపు నియమాలు-2020" ల ననుసరించి ఆస్థుల క్రయ విక్రయాలకు రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల "మూలధన విలువల" ఆధారం గా ఆస్థి పన్ను విధించుటకు ప్రభుత్వం వారు నిర్దేశించియున్నారు. ఈ విధానం తేది. 01.04.2021 నుండి అమలు చేయవలసి యున్నది.

కావున ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టం-1965 లోని సెక్షన్ 81, 85 మరియు 87 ప్రకారం ఆస్థి పన్ను విధించుటకు గాను మరియు అట్టి ఆస్తి పన్ను రేటు నివాస భవనముల "మూలధన విలువ" మొత్తం పై 0.15% మరియు నివాసేతర భవనముల "మూలధన విలువ" మొత్తం పై 0.30% విధించుటకు కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం. 86, తేది. 24.12.2020 నందు ప్రతిపాదించి యున్నారు. వివరములు ఈ క్రింది షెడ్యూల్ నందు చూపడమైనది.

Scanned with CamScanner

# షెడ్యూలు

| | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలంపై పన్ను శాతం: 0.20% (సంవత్సరమునకు) |
|---|---|---|---|
| | నివాస భవనములపై పన్ను శాతం: 0.15% | నివాసేతర భవనములపై పన్ను శాతం: 0.30% | |
| 1. సాధారణ పన్ను శాతం | 0.075% | 0.15% | 0.10% |
| 2. నీటి పన్ను శాతం | 0.030% | 0.06 % | 0.04% |
| 3. డ్రైనేజ్ పన్ను శాతం | 0.015% | 0.03 % | 0.02% |
| 4. లైటింగ్ పన్ను శాతం | 0.015% | 0.03 % | 0.02% |
| 5. కన్జర్వేన్సీ పన్ను శాతం | 0.015% | 0.03 % | 0.02% |
| **మొత్తం పన్ను శాతం** | 0.15% | 0.30% | 0.20% |

పై రేట్లతో లెక్కించిన ఆస్తి పన్ను మొత్తం పై 8% లైబ్రరీ సెస్ విధించబడును.

సదరు ఇంటిపన్నుల ముసాయిదా నోటిఫికేషన్ ను తేది:04.06.2021 న ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు జిల్లా ఎడిషన్ లో ప్రచురించి నిర్దేశించిన రేట్లపై ఏవేని అభ్యంతరములు / సూచనలు / సలహాలు ఉన్న యెడల ప్రకటన వెలువడిన 30 దినములలో అనగా తేది:03.07.2021 లోపు లిఖిత పూర్వకముగా పురపాలక సంఘ కార్యాలయములో దాఖలు పరచవలసినదిగా తెలియజేయడమైనది.

సదరు నోటిఫికేషన్ ను అనుసరించి రెండు (2) అభ్యంతరములు జి.ఓ.ఎం.ఎస్.198 ఎం.ఏ. & యు.డి. డిపార్టుమెంట్ తేది:24-11-2020 గలదిని రద్దు చేయవలసినదిగా కోరుతూ ఈ కార్యాలయమునకు దాఖలు పడినవి. సదరు అభ్యంతరములు కౌన్సిల్ వారి పరిధిలో లేనందున తేది:19.07.2021న నిర్వహించిన కౌన్సిల్ వారి ప్రత్యేక సమావేశం నందు తీర్మానం నెం.52 ద్వారా పై రేట్లను ఆమోదిస్తూ తేది:01.04.2021 నుండి సాలూరు పురపాలక సంఘ పరిధిలోగల "భవనముల మూలధన విలువ" పై నివాస భవనములకు 0.15%, నివాసేతర భవనములకు 0.30% మరియు ఖాళీ స్థలములపై 0.20% ఆస్తి పన్ను విధించుటకు తీర్మానించియున్నారు.

స్థలం: సాలూరు
తేది: .07.2021

కమీషనరు
సాలూరు పురపాలక సంఘం

19/07/2021
19/7/2021